
# అల్లుడు అలకపాన్పు

తంగెళ్ల పాండురంగశర్మ



సాయంత్రం ఆరుగంటల కల్లా ఆఫీసునుంచి ఇంటికి చేరుకున్నాడు గుర్నాధం. వేడివేడి కాఫీతీసుకొచ్చి భర్తకు అందించింది అరుణ. సోఫాలో కూర్చుని కాఫీ తాగుతూ."ఏమిటి విశేషాలు అరుణా.. ఈ వేళ నీ ముఖం కళకళలాడుతోందే.. అయితే ఏదో స్పెషల్ న్యూస్ ఉందన్నమాట..! అంటూ కాఫీ కప్పు టేబుల్ మీద పెట్టాడు.

ఇంతలో "ప్రియదత్త" వార పత్రిక క్రింద దాచిన పోస్టుకవరు తీసి నవ్వుతూ భర్తకు ఇచ్చింది.

కవరు విప్పి ఉత్తరం చదివాడు. "అయితే ఈ సారి దసరా పండుగకు మళ్ళీ మీ నాన్నగారు ఆహ్వానించారన్నమాట..! ఓకే.. అలాగే వెడదాం... కానీ.."ఏదో చెప్పబోయి ఆగిపోయాడు గుర్నాధం. పంతాలు, పట్టింపులు, అతనికి అసలు గిట్టవు..!

"ఏమిటీ.. అలా ఒక్కసారి ఆగిపోయారు.. అయితే మీ సందేహం ఏమిటీ..?" అంటూ అరుణ ప్రశ్నార్ధకంగా భర్తవంక చూసింది. నిజం తెలుసుకోవాలనేదే ఆమె నైజం..!

"ఏమీ లేదులేవోయీ.. అయినా ఆ విషయం చెబితే మళ్ళీ మనిద్దరి మధ్యా కోపతాపాలు ఒక్కసారిగా కస్సుమంటాయి. ఆ తరువాత నిన్ను ఓదార్చటానికి నా తరం కాదు. ప్రతి సంవత్సరం ఈ తంతుమనిద్దరి మధ్యామామూలేగా.."అంటూ ట్రాన్సిస్టర్ ఆన్ చేశాడు! 'కలనిజమాయగా.. కోరికలే తీరగా.. అన్న పాట రేడియోలో రాగానే కావాలనే సౌండును కొంచం పెద్దగా పెట్టాడు. ఒకోసారి ఇలాంటి విషయాలే అరుణకు చిరాకు కల్గిస్తాయి..!

"ఇంతకు మళ్ళీ మా నాన్నగారికి ఏ టెండర్ పెట్టబోతున్నారూ.." అంటూ ఆత్రంగా భర్తను అడిగింది అరుణ! అయినావాళ్ళ అన్యోన్యదాంపత్యం చూడ ముచ్చటగా ఉంటుంది.

"ఎందుకులే... మన పెళ్ళిలో అలక పాన్పుసంగతి గుర్తుచేసినప్పుడల్లా అగ్గిమీద గుగ్గిలంలా నా మీద చిందులేస్తావు కదా..! అయినా అయిదేళ్ళు గడిచిపోయాయి.. ఏం లాభం.. అదేమిటంటే.. మా నాన్నగారి సంగతి మీకు తెలిసికూడా ఎందుకిలా నన్ను ఇబ్బందిపెడతారూ అంటావు..!" నసుగుతూ అరుణతో అన్నాడు గుర్నాధం మొత్తానికి సరదారాయుడే..!



## అర్ధాంగి

నానాపటేకర్, ఆయేషాజుల్కా ఇద్దరూ ఒక ప్రాణంగా వుంటారు. సినిమాల్లో నటించినా, నిజ జీవితంలో వున్నా ఇతరులేమనుకుంటారోనన్న ధ్యాసే లేదు. అందుకే ఇలా కలిసిపోయారు. 'నానా' దూరంగా వుంటే పిచ్చెక్కుతుంది. షూటింగ్స్‌లోనే హాయిగా వుంటుంది. 'నానా' స్పర్శలోని మాధుర్యం అది! అందుకే ఎప్పుడూ అర్ధాంగిగా వుండి పోవాలని కలలుగంటోంది. (నానాకి వుండొద్దూ?)

ఆనందరావుగారికి ఇద్దరూ ఆడపిల్లలే..! నామ మాత్రపు ఉద్యోగం.. చాలీ చాలని జీతం..! అయినా ఏదురభ్యాసాలు లేని కారణంగా ఆ వచ్చే జీతంతోనే.. సంసారాన్ని నెట్టుకొస్తున్నాడు ఆనందరావు! పెద్దమ్మాయి పెళ్ళికి చేసిన అప్పు తీరగానే... వెంటనే అరుణ వివాహం కూడా జరిగింది. జీతం ఏడాది కోసారి పెంచటం వలన ఆనందరావుకు ఇప్పుడు పెద్దగా ఆర్థిక ఇబ్బందులు లేవు. అయినా రెండో అల్లుడికి పెళ్ళిలో అలకపాన్పు సమయంలో చేసిన వాగ్దానం తరుచూ అనందరావును వేధిస్తూనే ఉంది! ఎలాగైనా ఆ ఒక్కటే తీర్చేస్తే.. ఆయనకి అన్ని బాధ్యతలూ తీరిపోయినట్లే..! సంతృప్తి అతని మనోవికాసానికి ఓ అద్భుతవరం..!

ఆరోజు సాయంత్రం ఆఫీసునుంచి ఇంటి ముఖం పట్టాడు ఆనందరావు. "ఏరా..! ఆనందం బాగున్నావా...! ఎన్నాళ్ళకు కల్సుకున్నాంరా..! ఏమిటీ విశేషాలూ..! ఆప్యాయంగా గురువులు పలకరించాడు. ఒకప్పుడు గురువులు తన ఇంటి ఎదురు పోర్షన్‌లో అద్దెకు ఉండేవాడు. ఇద్దరూ జీవికా జీవుల్లా... కలిసి మెలిసి కాలక్షేపం చేసేవారు. సలహాల సంప్రదింపులు, వారికే చెల్లుబాటు!

"ఎన్నాళ్ళైందిరా.. నిన్నుచూసి.. ఇప్పుడేం చేస్తున్నావు.. అంతా బాగున్నారా..!"అంటూ ఆనందరావు గురువులుతో కలిసి టీస్టాల్ దగ్గరికి వెళ్ళారు. ఇద్దరూ టీ తాగుతూ పిచ్చా.. పాటి చాలా సేపు మాట్లాడుకున్నారు స్నేహాన్ని జీవితాంతం వారిరువురు గౌరవించేవారు..!


"అదిసరే..! ఇంతకి అరుణ పెళ్ళి చేశావా అల్లుడేంచేస్తున్నాడు..?" గురువులు అడిగాడు స్వంతకుటుంబీకుల్లా వ్యవహరించటం అతను తెలుసుకున్న అక్షరసత్యం..! "అరుణ పెళ్ళికూడా అయిపోయిందిరా.. అల్లుడుగారు ఫరవాలేదు.. సర్దుకుపోయే మనస్థత్వం..! కానీ..." అంటూ ఆనందరావు బాధగా నిట్టూర్చాడు. అంతర్మధనం అతనికి అలవాటే..!

"ఏమిటీ.. అలా చెబుతూ-చెబుతూ ఆగిపోయావు.. ఎనీ ప్రాబ్లమ్..?" గురువులు రెట్టించాడు. "అబ్బే..! ఏంలేదురా.. అరుణ పెళ్ళిలో అలకపాన్పు సమయంలో అల్లుడుగారి కోరికను అయిదేళ్ళైనా ఇంతవరకూ తీర్చలేకపోయాను. అదే నా బాధ..!" అన్నాడు ఆనందరావు.

"అరుణా తయారయ్యావా నేను రెడీ.. గదిలో సూట్‌కేస్ ఇలా తీసుకురా...రైలు టైం అయిపోతోంది.. తొందరగా బయల్దేరూ.. ఈ లోపు నేను ఆటో తీసుకొస్తాను!"అంటూ గుర్నాధం అలా బయటికి వెళ్ళాడు.

"ఏం గురూ..! ఏమిటి హడావుడి..! పండక్కి అత్తగారింటికి వెళుతున్నారా..?"అడిగాడు ఆఫీసు ప్యూన్ భద్రం.

"అవును రేపు సెకండ్ సాటర్‌డే ఎల్లుండి ఆదివారం ఆ తరువాత మూడురోజులు సెలవు పెట్టా..! ఆటోకోసం ఎదురుచూస్తూ అన్నాడు



## భయం



పోటీ ఎప్పుడూ వుండాలి గాని ఆ పోటీ హెల్దీగా వుండాలి. హెల్దీగా లేని పోటీ విషమ పరిస్థితులకు దారి తీస్తుంది. ప్రస్తుతం ఆ ధోరణి ఇండస్ట్రీలో కొనసాగుతుంది. నేను, జానకి గారు, లీల గారు, జమునా రాణి, ఎల్.ఆర్.ఈశ్వరి అంతా పోటీ పడ్డాం. పోటీగా ఫీలయ్యే పాడాం. అయితే ఒకరంటే మరొకరికి వల్లమాలిన గౌరవం వుండేది. అటువంటిది ఈ రోజుల్లో ఆ పోటీ ఎన్ని అనర్థాల్ని సృష్టిస్తుందో ఆలోచిస్తే ఇది ఎటు దారి తీస్తుందో అని భయంగా వుంది అంటోంది సీనియర్ గాయని పి.సుశీల.

గుర్నాధం..!

ఆ రోజు స్టేషన్ ప్రయాణీకుల రద్దీతో హడావుడిగా కనిపిస్తోంది. మైక్‌లో రైలు బయల్దేరుటకు సిద్ధంగా ఉన్నదన్న ప్రకటనను విన్న అరుణ అతి కష్టంమీద కంపార్ట్‌మెంటులోనికి వెళ్ళికూర్చుంది. వాటర్ బాటెల్ తీసుకొని గుర్నాధం కూడా రైలు ఎక్కాడు. అంతలోనే రైలు కదిలింది! న్యూస్ పేపర్ తిరగేస్తూ కూర్చున్నాడు గుర్నాధం! రైలువేగం పుంజుకుంది. అరుణ మనస్సులో ఒక్కసారి వాళ్ళ నాన్నగారి పరిస్థితులన్నీ రైలు వేగంకన్నా మరింత ఎక్కువ వేగంగా పరుగెడుతున్నాయి..! బిచ్చగాళ్ళ పాటలు, బఠాణీలు అమ్మేవారికేకలు, రైలు హారన్, ఇవేవీ అరుణకు వినిపించటంలేదు. ఆమె హృదయంలో పెనుగులాడే బాధ ఒక్కటే..! అయిదేళ్ళు గడిచినా నాన్నగారు అల్లుడిగారి కోరిక తీర్చలేకపోయారనే బాధ పదేపదేగుర్తుకొస్తోంది. అలాగే నిద్రలోకి జారుకుంది అరుణ!

రైలు విజయవాడ స్టేషన్లో ఆగింది. గుర్నాధం హడావుడిగా అరుణను నిద్రలేపాడు. సూట్‌కేస్ తీసుకొని ఇద్దరూ రైలు దిగి, ప్లాట్‌ఫారంమీద నిలబడ్డారు. "అమ్మా..! అరుణా..!" అంటూ ఆనందరావు ఎదురెళ్ళి ఆప్యాయంగా పలకరించాడు. అందరూ కలిసి ఇంటికి వెళ్ళారు. ఆడపిల్లల సుఖసంతోషాలే తన జీవితలక్ష్యం..!

"రండి అల్లుడుగారు.. బాగున్నారా... కాళ్ళుకడుక్కోండి...!" అంటూ టవల్ అందించింది అనూరాధ. కూతురుతో లోపలికి వెళ్ళి మాటల్లో మునిగి పోయారు ఇద్దరూ..! ఆనందరావు ఆదరా బాదరాగా సంచి పట్టుకొని బజారు బయల్దేరాడు.

ఆ సమయంలో పండుగకు అల్లుడి కోరిక ఈ సారి తప్పక తీర్చాలనే పట్టుదల ఆనందరావులో పెరిగింది. ఆరు నూరైనా ఈ సారి అది తప్పక కొని ఇవ్వాల్సిందే..! అనుకుంటూ బట్టల షాపువైపు బయల్దేరాడు నిజాయితీకి మరోపేరు అతని తీరు..!

"ఈ రోజుల్లో ఆదాయం అంతంత మాత్రమే సంసారబాధ్యతలు మాత్రం ఎక్కువ! అధికధరలు చూడబోతే సామాన్యుణ్ణి కృంగతీస్తున్నాయి. యాజమాన్యం మాత్రం వారి షరామామూలే. అవసరానికి అడ్వాన్స్ అడిగితే.. అది తీరేదాకా జీతంలో కోత తప్పటంలేదు! ఈ సంగతులన్నీ ఇంట్లో తెలిస్తే ఎంతో నామోషిగా ఉంటుంది! అయినా ఈ జీవిత సమరంలో ఇవన్నీమామూలే..! ఆర్థిక పరిస్థితుల్ని బేరేజు వేసుకుని కాలం గడుపుకునే పరిస్థితుల్లో నాబోటి వారుంటే.. మరి కొందరు ముందు చూపులోపించి.. అధిక ఆర్థిక భారాన్ని అవలీలగా భరిస్తూఉంటారు. నెలసరి ఆదాయంలో కొంత దాచుకుంటే... అవసరానికి ఆపైకం ఆదుకుంటుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆ పొదుపుధనమే నన్ను ఆదుకుంటోంది!" ఆ విధంగా మధనపడుతూ... ఆనందరావు పండగ సరుకులన్నీ కొనుక్కొని ఇంటికి బయల్దేరాడు. జీవితంలో రాజీధోరణి అడుగడుగునా తనకు అలవాటే...!

దారిలో గురువులు ఎవరితోనో మాట్లాడుతూ.. అల్లంతదూరంలో ఆనందరావును గమనించాడు. "ఆనందం..ఆనందం... ఏమిట్రా హడావుడి పండక్కి కూతురు, అల్లుడు వచ్చారా? ఆదుర్దాగా అడిగాడు. తను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉండాలనే ధోరణి అతనిది..!

అవును రా...! అమ్మాయి,, అల్లుడు దసరా పండక్కి వచ్చారు.!" ఆనందంగా చెప్పాడు ఆనందరావు.

"మరి అల్లుడిగారి అలకపాన్పు సంగతి ఏం ఆలోచించావు..!" గురువులు చమత్కరించాడు. "ఈ రోజు సాయంత్రం నువ్వు నాతో ఒకసారి రావాలిరా...!" అన్నాడు ఆనందరావు. "అలాగే.. ఇంతకీ ఏం ఇవ్వాలనుకున్నావు." "అవన్నీ తరువాత చెప్తాను. నిన్ను ఎక్కడ కలవాలి?" ఆత్రంగా అడిగాడు ఆనందరావు"కేరాఫ్.. జయా ఎలక్ట్రానిక్స్..!" చెప్పాడు గురువులు. అదివిన్న ఆనందరావు ఆశ్చర్యపోయాడు. ఇంకెందుకూ ఆలశ్యం.! ఆడబోయిన తీర్థం ఎదురైనట్లు.. అనిపించి ఆక్షణంలో ఆనందరావు


# ప్రియదత్త

**సకుటుంబ సచిత్ర వార పత్రిక**

**14-11-2001 సంచిక**

ప్రముఖ రచయిత(త్రు)ల కథలు, ప్రత్యేక వ్యాసాలు, శీర్షికలతో దీపావళి సంచికగా వెలువడుతుంది.

# అర్ధ నగ్న సుందరి 'మమత' నగ్న సత్యాలు!



★నేను సెక్స్ బాంబునే... సో వాట్? ఇది కాంప్లిమెంట్‌గానే ఫీలవుతున్నా...మీకేమన్నా అభ్యంతరమా?

★అక్షయ్ జీన్ పేంట్స్ మార్చినట్లుగా అమ్మాయిల్ని మారుస్తుంటాడు. ఆ తప్పు మగాడిది కాదు. అమ్ముడుపోయే ఆడవాళ్లది. లేదా అలుసుగా దొరికే అడవాళ్లది.

★అమీర్‌కి, నాకూ మధ్య ఎటువంటి సంబంధం వుందో. టిను వర్మకీ, నాకూ మధ్య అంతే సంబంధం వుంది.

★జీవితంలో నేను సెక్సుని విడిచి పెట్టలేను, నాన్ వెజిటేరియన్‌ని విడిచిపెట్టలేను.

★అందరూ వేసినట్లే బాబీడియోల్ కూడా నాకు ఒక ట్రయల్ వేశాడు. అయితే నేనే దాన్ని డెవలప్ చేయలేదు. సరికదా తనకు తాను డ్రాప్ చేసుకునేలా చేశాను.

★రాజ్‌కుమార్ సంతోషి నన్ను కోరుకున్నాడు. తనతో బాటు ఖండాలాలో కొన్ని రాత్రులు గడపమన్నాడు. పైగా సినీ ఫీల్డులో ఇది సర్వ సాధారణం. ఒక సినిమాలో నటించాలంటే ఇలా చేయకతప్పదు అంటూ హితవు చెప్పేడు. అలా అయితే ఇప్పటికి నేను ముప్పై ఏడు సినిమాల్లో నటించాను. అంటే ముప్పై ఏడు మందితో పడుకున్నానా?

★నాకు మగవాడు నచ్చాలేగాని పేద,ధనిక భేదాలు చూడను ఎంజాయ్‌మెంట్‌లో ఈ తేడాలుంటాయా?

★నాకింత వరకూ ఆడదాని శరీరాన్ని తప్ప మనసుని ప్రేమించే ప్రేమికుడు కనిపించలేదు. నా దృష్టి లోపం కాదు. దాదాపు లేడనే చెప్పగలను.

★ నా దృష్టిలో సెక్సు వేరు, ప్రేమ వేరు కాదు. ఒకటుంటే మరొకటి తప్పనిసరిగా వుంటుంది. లేదా రెండూ వుండవు అంటోంది మమత. అక్షరసత్యాలని తను నమ్మిన వాటిని గురించి చెబుతూ. (ఎవరి పిచ్చివారికానందం)

సంబరపడిపోయాడు. రకరకాల ఆలోచనలు అతని మనస్సులో ఒక్కసారి తళుక్కుమన్నాయి! ధైర్యానికి మరో పేరు అతని మనో బలం,,!

ఆ సాయంత్రం ఆనందరావు గురువులు చెప్పిన షోరూంకు చేరుకున్నాడు. లోపల అందంగా షోకేసుల్లో అలంకరించిన ఎన్నో ఎలక్ట్రానిక్స్ వస్తువుల్ని చూసి ఆనందించాడు. గురువులు ఆప్యాయంగా ఆనందరావును పలకరించి వాళ్ళ బాస్‌కు పరిచయం చేశాడు. ఎదురుగా ఉన్న కౌంటర్లో డిస్‌ప్లే చేసిన పోర్టబుల్ కలర్ టీ.వి.పై ఆనందరావు కళ్ళు పడ్డాయి..! విషయాలన్నీ గురువులుకు వివరించాడు. చిరకాల మిత్రునికి తగిన విధంగా సాయపడాలనే భావం గురువుల్ని ప్రోత్సహించింది..! అతి స్వల్ప ధరకు ఆ కలర్ టీ.వి.ని స్వంతం చేసుకున్నాడు అనందరావు. గిఫ్ట్‌ప్యాక్ చేయించి గురువులు దానిని ఆనందరావుకు అందజేశాడు. గ్యారెంటీ కార్డుపై గుర్నాధం యడ్రసురాసి ఇచ్చాడు గురువులు..!

"ఆనందం.. నీ నిర్ణయం ప్రశంసనీయం..! ముందు చూపుతో నెలనెలా పొదుపు పథకంలోజేరి.. అవసరానికి ఆ సొమ్మును యిలా ఒక మంచి పనికి సద్వినియోగం చేశావు. నీ లాంటి ఆదర్శభావాలు గల వారిని చూసి, నేటి తరం నేర్చుకోవాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయి. సామాన్య జీవితాన్ని గడుపుతూ, పొదుపు పథకాల్లో నీ కష్టార్జితాన్ని కుదువపెట్టి.. అవసరానికి వినియోగించుకున్న ఘనత నీకు దక్కింది! నేటి సమాజంలో నీ లాగా అందరూ ఒక సముచిత నిర్ణయాల్ని తీసుకుని, తద్వారా లాభాల బాటలో పయనిస్తూ సాగిపోతే.. వారి జీవితాలు నందనవనాల్లా శోభిస్తాయి..! ఎవరో వస్తారు.. ఏదో చేస్తారు.. అని ఎదురు చూడకుండా మనకర్తవ్యాన్ని.. మన కృషిని, మనం నిర్వర్తించాలి. ఆ ప్రగతిపథంలో పయనించి, సాధించే విజయం అందరి స్మృతి పథంలో పదికాలాలపాటు చిరస్మరణీయంగా నిలిచి పోతుంది! బెస్ట్ ఆఫ్ లక్..!అంటూ ఆనందరావుని అభినందించాడు గురువులు..!

ఆ రోజు విజయదశమి..! ఆనందరావు కుటుంబసభ్యులందరూ పండగ ముస్తాబు చేసుకున్నారు. కూతురుకు, అల్లుడికి ఇష్టమైన పిండివంటలు తయారు చేసింది అనూరాధ..! సరదాగా కబుర్లు చెప్పుకుంటూ అందరూ భోజనాలు పూర్తిచేశారు. కొత్త బట్టలు పెట్టే కార్యక్రమం ముగిసింది. ఇంతలో. గదిలో నుంచి 'గిఫ్ట్‌ప్యాక్'ను ఆనందరావు తెచ్చి అల్లుడిగారికి అందజేశాడు!

"అల్లుడూ..! ఈ నాటికి నేను నీ పెళ్ళినాటి అలకపాన్పును ఇవ్వగలిగాను. ఇన్నాళ్ళూ జరిగిన ఆలశ్యానికి మరోలా అనుకోవద్దు..!" అన్న మామగారి మాటలకు గుర్నాధం కృతజ్ఞతాభావంతో అభివాదం చేశాడు. తండ్రి పెట్టిన పట్టుచీరతో ముస్తాబై విక్టరీ సూచనగా తన రెండు వేళ్ళూ భర్తకు చూపించింది..!

"ఇంకా ఆలశ్యం దేనికీ.. టీ.వి.ని ఆన్ చెయ్యండీ" అంటూ అరుణ భర్తను ప్రేరేపించింది..! తన తండ్రి ఆదర్శభావానికి ఈ సంఘటన నిదర్శనం అనుకుంటూ ఆనందించింది అరుణ!

ఆ క్షణంలో ఆనందరావు దంపతుల కళ్ళనుండి ఆనంద భాష్పాలు రాలాయి..! ఇంతలో గురువులు వచ్చి అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశాడు..!

ఆ నాటి దసరాప్రత్యేక కార్యక్రమాల్ని టీ.వి.లో చూస్తూ.. అందరూ ఆనందసాగరంలో విహరించారు..!!